నిజామాబాద్ | కామారెడ్డి వార్త



# 12న వివేక తీర్థనంద స్వామి రాక

**బాల్కొండ, ప్రభాతవార్త**



గత తొమ్మిది నెలలుగా నిరంతరముగా శ్రీ నిమిషాంబా దేవి ఆలయంలో జరుగుచున్న గీతా పారాయణం గురించి తెలుసుకొని మంత్రముగ్ధులైన శ్రీ విశోకా తీర్థానంద స్వామి వారు హైదరాబాదు నుండి ఈనెల 12వ తేదీన శ్రీ నిమిషాంబ దేవి ఆలయానికి వస్తున్నారని ఆలయ అకౌంటెంట్ బ్రహ్మరౌతు రవికిరణ్ వర్మ, సేవకులు బ్రహ్మరౌతు నర్సింగ రావు, చౌదర గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అకౌంటెంట్ మాట్లాడుతూ ఆలయము అభివృద్ధి చెందాలానే ఉద్దేశ్యంతో ప్రతి సోమవారం సాయంత్రం 6:30 నుండి 8:30 వరకు భగవద్గీత పారాయణ కార్యక్రమము నిర్వహిస్తున్నామని, పుట్టిన ప్రతి వ్యక్తి భగవద్గీతను తప్పకుండా చదివి అందులో శ్రీకృష్ణ భగవానుడు చెప్పినటువంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని తమ జీవనాన్ని కొనసాగించాలని, అప్పుడే మనిషి జీవితం సార్థకం అవుతుందని లేనిచో ఈ జన్మ వ్యర్థమవుతుందని తెలిపారు. అలా తమ జీవితాన్ని వ్యర్థం చేసుకున్నటువంటి వ్యక్తి మరుజన్మలో ఇంకా ఘోరంగా పతనమై పోతాడని శ్రీ కృష్ణ భగవానుడు తెలిపారని,అందువల్ల ఆ భగవానుడు ఇచ్చినటువంటి జన్మను వృధా చేసుకోకుండా ఉండాలంటే ప్రతి సోమవారం జరిగే ఈ కార్యక్రమంలో తప్పకుండ పాల్గొని శ్రీకృష్ణ భగవానుడు బోధించిన పలు విషయాలను తెలుసుకొని మంచి జీవితం పొందాలని పేర్కొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు దళితబంధు ఇవ్వాలి

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**




ఆర్మూర్ శుక్రవారం రోజు తెలంగాణ ఉద్యమం కోసం జర్నలిస్టులు చేసిన పోరాటానికి కేసీఆర్ ప్రభుత్వం కృతజ్ఞతలు చాటుకోవాలి. మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ మహాజన వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మందకృష్ణ మాదిగ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు వార్తలు పంపే బాధ్యతతో పాటు ఉద్యమాన్ని విజయతీరాలకు చేర్చేందుకు పోరాటం చేసి బహుముఖ పాత్రను నిర్వర్తించారని అన్నారు. 2014 ఎన్నికల సమయంలో కేసీఆర్ ఎన్నో హామీలు ఇచ్చిన వాటిని నెరవేర్చలేకపోయారని అన్నారు. జర్నలిస్టుల ఇవ్వాల్సిన అగడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు నేటికీ సంపూర్ణంగా అందించలేకపోయారని తెలిపారు. జర్నలిస్టుల ఆవేదనను చెప్పుకోవడానికి వారి ఆకాంక్షను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి సమాచార పౌర సంబంధాల శాఖను ప్రత్యేక మంత్రికి అప్పగించాలని అన్నారు జర్నలిస్టుల భవన్లో నిర్మించాలని అలాగే కేరళ తమిళనాడు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసినట్టుగా రిటైర్మెంట్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ ఇచ్చే పథకాన్ని అమలు చేయాలని కోరారు. అలాగే దళిత బందులో ప్రత్యేక ప్రాధాన్యత జర్నలిస్టులకు ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం మహాజన వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ పోరాటం చేస్తుందని ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులో మతంగి దాస్, సుంచు అశోక్ ,సాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలి

## బాన్సువాడ బిజెపి ఇన్చార్జ్ మల్యాద్రి రెడ్డి

**ప్రభాతవార్త, రుద్రూర్**



రుద్రూర్ మండల కేంద్రంలో కొంతమంది నిరుపేద యువతులు వారికి డబుల్ బెడ్ రూములు ఇవ్వలేదని నిన్నటి నుండి నిరాహార దీక్ష మొదలు పెట్టడం జరిగింది రిలే నిరాహార దీక్షలో పాల్గొంటున్న మహిళలకు మద్దతుగా శుక్రవారం నాడ బిజెపి బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ మల్యాద్రి రెడ్డి పాల్గొని మహిళలకు బిజెపి అండగా ఉంటుందని తెలియజేశారు రుద్రూర్ మండల కేంద్రంలో కొంతమంది అర్హులైన మహిళలకు డబుల్ బెడ్ రూమ్ లు కానీ ఇళ్ల స్థలాలు గాని ఇచ్చి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బస్టాండ్ సెంటర్లో సీసీ కెమెరాలు పనిచేయడం లేదని విచ్చలవిడిగా మొరము మరియు ఇసుక మాఫియా జరుగుతోందని పోలీసులు వెంటనే వాటిని అదుపు చేయాలని వారు డిమాండ్ చేశారు అర్హులైన మహిళలు డబుల్ బెడ్ రూమ్ కోసం అభ్యర్థన చేసుకుంటే వారిని అసభ్యకరంగా మాట్లాడడం పద్ధతి కాదని ఆడవారితో సభ్యతగా మెలగాలని వారు సూచించారు వెంటనే వారికి ప్రభుత్వ పరంగా ఇండ్లు మరియు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని మాల్యాద్రి రెడ్డి కోరారు. ఇంకా ఈయొక్క రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుధాకర్ గౌడ్, సీనియర్ నాయకులు తోట శంకర్ పటేల్, యముల గజేందర్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై వినతి పత్రం

**బాల్కొండ, ప్రభాతవార్త**



బాల్కొండ మండలంలో భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై ఎమ్మార్వో గారికి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూతల శ్రీనివాస్ రెడ్డి హాజరై ఆయన మాట్లాడారు.. రైతులకు ఏక కాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేయాలని అలాగే రైతులకు ఉచిత ఎరువులు పంపిణీ చేయాలని పసల్ బీమా యోజన తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అమలు చేయాలని ఎమ్మార్వో గారికి భారతీయ కిసాన్ మోర్చా బాల్కొండ మండల అధ్యక్షుడు ఆరేపల్లి నర్సయ్య ఆధ్వర్యంలో మెమొరండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నిజామాబాద్ భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు తోట చిన్నయ్య మండల అధ్యక్షులు ఆరేపల్లి నర్సయ్య బిజెపి మండల అధ్యక్షులు అంబటి నవీన్ జనరల్ సెక్రటరీ నక్కల గణేష్ జిల్లా కార్యవర్గ సభ్యుడు నక్కల శ్రీనివాస్ గౌడ్ బీజేవైఎం మండల అధ్యక్షులు జక్కం శ్రీకాంత్ సెక్రటరీ రామన్ శివ ఐటీ సెల్ కన్వీనర్ ఒత్తింటి రమేష్ యాదవ్ ఓబిసి మండల అధ్యక్షులు కళ్లెం సుధాకర్ మరియు కడ్తాల్ రాజేశ్వర్ తోట మహేష్ అభిప్రా అశోక్ పవన్ భూమేష్ టేకుల పల్లి గంగాధర్ అనికేష్ పవన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుద్వాన్పూర్ పాఠశాలలో సరస్వతి విగ్రహావిష్కరణ

**నందిపేట ప్రభాతవార్త:**



నందిపేట మండలంలోని కొద్వాన్పూర్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామస్తుల సౌజన్యంతో పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది అలాగే శిక్ష ఆధ్వర్యంలో డిజిటల్ తరగతులు ప్రారంభోత్సవం ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డి సాయ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజాప్రతినిధులు గ్రామస్తులు సహాయ సహకారాలతో సరస్వతి విగ్రహ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ యొక్క కార్యక్రమానికి సహకరించిన గ్రామంలోని ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయన్న ఎంపిటిసి గోదావరి ప్రవీణ్ గౌడ్ ఎస్ ఎం సి చైర్మన్ జావిద్ ఉపాధ్యాయ బృందం గీత స్వర్ణలత సాయ రెడ్డి గంగాధర్ పాల్గొన్నారు.

# గౌడ సంఘ భవనానికి భూమి పూజ

**బిక్కనూర్, ప్రభాతవార్త :**



పట్టణ శివారులో స్థానిక ఎల్లమ్మ ఆలయం వద్ద నూతనంగా నిర్మించనున్న గౌడ సంఘ భవన నిర్మాణానికి శుక్రవారం గౌడ సంఘ సభ్యులు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘ అధ్యక్షుడు సిద్ధ గౌడ్ మాట్లాడుతూ సంఘ సభ్యుల సహకారంతో ఎల్లమ్మ ఆలయం వద్ద భవన నిర్మాణం తో పాటు ప్రహరీ గోడ నిర్మించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుస్తులు పంపిణీ

**బాన్సువాడ డిసెంబర్ 9 ప్రభాతవార్త**

తెలంగాణ తల్లి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని వర్ని మండలం కూనిపూర్ అంగన్వాడి కేంద్రంలో పీసీసీ డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పిల్లలకు డ్రెస్సులు, పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం కూనిపూర్ రాజారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన తల్లి సోనియమ్మ పుట్టినరోజు వేడుకలు చిన్నపిల్లల మధ్య ఏర్పాటు చేసి నిండు నూరేళ్లు సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని కోరడమైనది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శశికళ, బాన్సువాడ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బోయిడి లక్ష్మణ్, అంగన్ వాడి టీచర్ పద్మ, మురలీకృష్ణ సార్,సంగీత టీచర్, గ్రామస్తులు సాయాగౌడ్,రాజేశ్వర్,నారాగౌడ్,వెంకట్‌గౌడ్,సుధాకర్,సాయులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా సిద్ధులగుట్ట

## భక్తులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**



ఆర్మూర్ పట్టణంలోని సిద్ధులగుట్ట ఘాట్ రోడ్ పొడవునా 40 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను గురువారం పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రారంభించారు. సిద్ధులగుట్టను గొప్ప ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించిన సంగతి విదితమే. ఆయన ప్రత్యేక చొరవ తీసుకొని సిద్ధులగుట్ట అభివృద్ధికి 20 కోట్ల రూపాయలు ఖర్చు చేసి డబుల్ లైన్ తో ఘాట్ రోడ్డు నిర్మించారు. ఆలయానికి కొత్త రథం సమకూర్చారు. సిద్ధులగుట్టపై ప్రతి సోమవారం క్రమం తప్పకుండా మూడు వేల మందికి జీవనన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా భోజన వసతి కలిపించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా రూ. 50 లక్షల వ్యయంతో బాత్ రూములు నిర్మించారు. వీటిని కూడా జీవన్ రెడ్డి గురువారం ప్రారంభించారు. సిద్ధులగుట్టపై పూర్తి స్థాయిలో సౌకర్యాలు కలిపించి ఎంతో ఘనంగా అభివృద్ధి చేసిన జీవన్ రెడ్డి భక్తులకు, పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సిద్ధులగుట్టపై నిర్వహణ తీరుతెన్నులను ఎప్పటికప్పుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. కాగా సెంట్రల్ లైటింగ్ సిస్టంను ప్రారంభించడానికి సిద్ధుల గుట్టపైకి వచ్చిన జీవన్ రెడ్డికి శివాలయం అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సమయంలో భక్తుల శివనామ స్మరణతో సిద్ధులగుట్ట మారుమోగింది. అభివృద్ధి ప్రధాత జీవనన్న వర్ధిల్లాలి, ఓం నమః శివాయ, శంభో శంకర హరహర మహాదేవ్ నినాదాల మధ్య జీవన్ రెడ్డి ఘాట్ రోడ్డు పొడవునా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టం ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత అయిదున్నర సంవత్సరాలుగా అభివృద్ధి పథంలో పురోగమిస్తున్న సిద్ధులగుట్ట నేడు ఆధ్యాత్మిక కేంద్రంగా అంగరంగ వైభవంతో విరాజిల్లుతోందన్నారు. సెంట్రల్ లైటింగ్‌తో కొత్తకాంతులు విరాజిమ్ముతున్న ఈ సిద్ధుల గుట్టపై నిర్మాణాలు నిరంతరాయంగా కొనసాగు తాయన్నారు. ప్రస్తుతం జ్ఞాన మందిర నిర్మాణం జరుగు తోందని, ఆర్మూర్ ఎస్ఎస్కే సమాజ్ ఆధ్వర్యంలో సహసార్జున స్వామి ఆలయ నిర్మాణం చేపట్టి త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని, ఆ మహా శంకరుడే తాను ప్రత్యక్షంగా నెరిసిన సిద్ధుల గుట్టను అభివృద్ధి చేసుకుంటూ భక్తజన కోటిని అలరి స్తున్నారని ఆయన అన్నారు. సిద్ధులగుట్ట చారిత్రాత్మక ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లుతుందని జీవన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఇదిలావుండగా సిద్ధులగుట్టపై నిర్మించ తలపెట్టిన సహస్రర్జున మందిర నిర్మాణ పను లను జీవన్ రెడ్డి పరిశీలించి ఆలయ కమిటీ, ఎస్ఎస్కే సమాజ్ కమిటీ సభ్యులకు పలు సలహాలు, సూచనలు చేశారు.

# ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**కమ్మర్‌పల్లి, ప్రభాతవార్త:**



మండలంలోని నర్సాపూర్ గ్రామంలో యాదవ సంఘం అధ్యక్షులు పొడెండ్ల సంజీవ్, కులస్థుల ఆధ్వర్యంలో మల్లన్న దేవుని గుడి నిర్మాణం కొరకు శుక్రవారం రోజున భూమి పూజ చేశారు. అనంతరం యాదవ సంఘ సభ్యులు మాట్లాడుతూ మల్లన్న గుడి సుమారు ఎకరం విస్తీర్ణంలో, 35 లక్షల రూపాయలతో నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రతి ఏటా అంక్సాపూర్ సంత మల్లన్న స్వామిని దర్శించుకునే వాళ్లమని, కానీ ఈసారి మా నర్సాపూర్ గ్రామంలోనే మల్లన్న స్వామిని నిర్మించి,పూజలు చేసే భాగ్యం దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రభాకర్, ఎంపిటిసి సుప్రియనవీన్ యాదవ్, గ్రామకమిటీ అధ్యక్షులు గణేష్, అనిమేన జీవన్, రాజన్న, బక్కన్న, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నిధుల మంజూరు కోసం ఎమ్మెల్యేకు వినతి

**సిరికొండ, ప్రభాతవార్త**



మైలారం గ్రామ మున్నూరు కాపు కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని టి ఎస్ ఆర్ టి సి చైర్మన్ రూ రల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం మంగళ వారం గ్రామంలో మున్నూరు కాపు కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరడంతో సానుకూలంగా స్పందించి త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా తమ గ్రామానికి రెండు హైమాస్ట్ లైట్లు కావాలని జిల్లా ఒలంపిక్ సంఘము ఉపాధ్యక్షులు ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ ను కోరగా సానుకూలంగా స్పందించి రెండు హైమాస్ట్ లైట్లు మంజూరు చేశారు. తమ గ్రామానికి కమ్యూనిటీ భవన నిర్మాణం మరియు హైమాస్ట్ లైట్లు నిర్మాణం కోసం హామీ ఇచ్చినందుకు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్లకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైలారం గ్రామ ఉపసర్పంచ్ గాండ్ల సత్యానంద్, రాజన్న, డాక్టర్ నర్సయ్య, రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం

**సిరికొండ, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరమని ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడానికి కూడా డబ్బులు లేని వారికి ముఖ్యమంత్రి అండగా ఉంటూ ఆపద సమయంలో వారిని ఆదుకుంటున్నారని జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షులు ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని మెట్టు మర్రి తాండ కి చెందిన కెతావత్ మంగి భాయ్ కి 1,50,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదల పక్షపాతి అని పేదలు కష్టాల్లో ఉంటే తాను చూడలేనని, అందుకే ముఖ్యమంత్రి సహాయనిది ఏర్పాటుచేసి ఎంతోమంది పేదల ప్రాణాలను కాపాడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంగీత రాజేందర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు ఆకుల తిరుమల్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు రమేష్, ఉపసర్పంచ్ జగన్నాయక్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**చందూర్, ప్రభాతవార్త:.**

చందూర్ మండల కేంద్రంలో కొద్ది రోజుల క్రితం యాక్సిడెంట్లో ప్రమాదానికి గురైన నిరుపేద కుటుంబానికి చెందిన గోసం మహేష్ ని రాష్ట్ర మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాస్ రావు పరామర్శించారు.. కుటుంబ బాధ్యత మహేష్ పైన ఆధారపడి ఉండటం వలన కుటుంబ పోషణ నిమిత్తం 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో చందూర్ మండల ఎంపీపీ లావణ్య రామ్ రెడ్డి , వైస్ ఎంపీపీ దశా గౌడ్ ,గ్రామ అధ్యక్షులు గుర్ల మల్లయ్య, సొసైటీ డైరెక్టర్ ఉమర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సలీం , మాజీ డిసిసి కార్యదర్శి గంగా ప్రసాద్ , సుద్దులం మాజీ సర్పంచ్ పీరియా నాయక్, వర్ని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణారెడ్డి ,చంద దత్తు, మోనుద్దీన్, దయానంద్ రవి ,శ్రీకాంత్, చాకలి సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




**బాన్సువాడ డిసెంబర్ 9 ప్రభాతవార్త**

ఘనంగా తెలంగాణ ఆకాంక్షం నెరవేర్చిన సోనియా గాంధీ వేడుకలను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం జరుపుకున్నారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ప్రజల తెలంగాణ కోరిక నెరవేర్చిందని వారు పేర్కొన్నారు. తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన టీపీసీసీ సభ్యులు బాన్స్‌వాడ నియోజక వర్గ ఇంచార్జి కాసుల బాల్‌రాజ్ కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ ఖలేఖ్, బాన్స్ వాడ మండల అధ్యక్షులు మంత్రి గణేష్, అధికార ప్రతినిధి గుడాల నగేష్ ,మాజీ ఎంపీటీసీ చంద్ర శేఖర్ గౌడ్, మండల మైనారిటీ అధ్యక్షులు నబి, కొట్టం గంగాధర్ , డైరెక్టర్ సాయిలు, షాహబ్, నార్ల రఘు, బిట్ల సూరి, మైనారిటీ పట్టణ అధ్యక్షులు అప్రోచ్ వెంకట్ రెడ్డి, దర్జీ జీవన్, హజారే శంకర్, హన్మాండ్లు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న గ్రామ అధ్యక్షుడు గోవింద్



**మద్నూర్, ప్రభాతవార్త, డిసెంబర్ 09**

మద్నూర్ మండలం మేనూర్ గ్రామంలో షార్ట్ షర్క్యూట్ వల్ల ఇల్లుతో సహా సర్వం కోల్పోయిన హైమది బెగమ్ కుటుంబానికి తెరాస మేనూర్ గ్రామ అధ్యక్షులు శ్రీ గోవింద్ అన్ని తానై ఎంతో సహృదయంతొ వారియొక్క కనీస అవసరాలను దృష్టిలో ఉంచుకొని 50 %ఎస్త్ర% ల బియ్యం ,5%ఎస్త్ర% వంటనూనె ,పప్పులు,కారం,తరితర వస్తువులను కొనిఇవ్వడంతో పాటు వారియొక్క భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని అన్ని విధాలా తను అండగా ఉంటాను అని ,అలాగే ఈ విషాదకర ప్రమాదాన్ని స్థానిక ఎమ్మెల్యే హన్మంత్ షిండే దృష్టికి తీసుకెళ్లి మీకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు.

# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**ఎడపల్లి, ప్రభాతవార్త**

60 ఏళ్ల తెలంగాణ కల సాకారం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ప్రదాత, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా శుక్రవారం కెప్టెన్ నివాసం లో కెక్ కట్ చేసారు.అనంతరం ఎడపల్లి మండలంలోని దుబ్బ తండా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పండ్ల పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు బుడ్డా పోశెట్టి, నీరడి రవికుమార్, లస్మయ్య, దేవీసింగ్, ఎర్ర శేఖర్, బోడ సూర్య, పెంట సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఈసీ ఆమోదం పొందిన బిఆర్ఎస్ పార్టీ



**ప్రభాతవార్త భీంగల్**

ఉద్యమ పార్టీగా మొదలై రాష్ట్ర రాజకీయాల్లో ముద్ర వేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, సాధించిన రాష్ట్రానికి ముఖ్య మంత్రి అయి తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచి భారతదేశాన్ని అభివృద్ధి చేయడానికి బిఆర్ఎస్ పార్టీని స్థాపించి నేడు ఈసీ ఆమోదం పొందిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ భవన్లో జెండా ఎగరవేయడం జరిగింది ఈ సందర్భంగా భీంగల్ మండలంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొనకటి నరసయ్య, టిఆర్ఎస్ పార్టీ భీమ్గల్ పట్టణ అధ్యక్షులు మల్లెల లక్ష్మణ్, జడ్పిటిసి చౌటుపల్లి రవి, మున్సిపల్ చైర్మన్ సురేందర్, జడ్పీ కోఆప్షన్ మోయిజ్, రైతుబంధు మండల అధ్యక్షులు శర్మ నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**చందూర్ ప్రభాతవార్త:**

చందూర్ మండల కేంద్రంలో శుక్రవారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. వైస్ ఎంపీపీ దశ గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన సందర్భంగా కేకును కట్ చేసి మిఠాయిలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పోతరాజు శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు గొల్ల మల్లయ్య, కిషన్ కేత అధ్యక్షులు గుర్ల సాయిలు, రాంరెడ్డి, పోతరాజు మహేందర్, రవి, డప్పు సాయిలు, మంగల్ రమేష్, సాకలి సంజు, పోతరాజు పోశెట్టి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రబి పంటలకు నీళ్లు వదలాలి



**ముప్కాల్, ప్రభాతవార్త:**

లక్ష్మి కాలువ ద్వారా నీటిని సరఫరా చేయాలని రైతు నాయకులు రెంజర్ల గ్రామానికి చెందిన బుల్లెట్ రాంరెడ్డి కోరారు. గుత్ప, జలాల్ పూర్ ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు (తుకాలు) పోసే సమయంలో కాలువల ద్వారా నీటిని సరఫరా చేసే విధంగా అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రెంజర్ల గ్రామ రైతులు నర్సయ్య, గంగాధర్, దినేష్, చిన్న రాజన్న పాల్గొన్నారు.

# రైతులకు ముప్కాల్ పోలీసుల విజ్ఞప్తి

**ముప్కాల్, ప్రభాతవార్త:**

మండల కేంద్రంతో పాటు మండలంలోని వేంపల్లి, కొత్తపల్లి, నల్లూర్, నాగంపేట్, రెంజర్ల మరియు వెంచిర్యాల గ్రామాలలోని ప్రధాన రోడ్లపై కేజ్ వీల్స్ తిరగడం నిషేధించడం జరిగిందని రైతులకు ముప్కాల్ ఎస్సై ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రోడ్లపై కేజ్ వీల్ ను తిప్పడం చట్టరీత్యా నేరమని ఈ సందర్భంగా పేర్కొన్నారులి. లిఅదేవిధంగా అక్రమంగా మొరం త్రవ్వకాలు జరిపిన, రాత్రి వేళల్లో ఇసుక, మొరం రవాణా జరిపిన చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అందుకు గాను ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు.

# వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ

**రుద్రూర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త :**

రుద్రూర్ మండల కేంద్రంలోని అక్బర్ నగర్ గ్రామంలో 25 లక్షల విలువ గల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శుక్రవారం బాన్సువాడ నియోజకవర్గ తెరాస పార్టీ ఇంచార్జ్ పోచారం సురేందర్ రెడ్డి భూమి పూజ చేశారు. గ్రామ సర్పంచ్ తీగుళ్ల గంగామణి వరప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి మా గ్రామానికి ఎన్నో సంక్షేమ పథకాలను ఇవ్వడం అదేవిధంగా మేము అడిగిన వెంటనే ప్రతి ఒక్కటి మా గ్రామానికి ఇచ్చినందుకు మా గ్రామం తరపున పాదాభివందనాలు తెలియజేస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అక్కపల్లి సుజాత నాగేందర్, జెడ్పిటిసి నారోజి గంగారాం, వైస్ ఎంపీపీ నట్కరి సాయిలు, తెరాస పార్టీ మండల అధ్యక్షుడు ప్రతి లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ తిగుళ్ల గంగామణి వరప్రసాద్, మాజీ సొసైటీ చైర్మన్ పత్తి రాము, తెరాస పార్టీ గ్రామ అధ్యక్షుడు తోట్ల గంగారాం, హౌసింగ్ ఏఈ నాగేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధి పేరుతో టిఆర్ఎస్‌కు అమ్ముడుపోయావ్

## ఎమ్మెల్యేకి నియోజకవర్గం కేంద్రంలోని బస్టాండ్ కనిపించడం లేదా.?

## నీకు చేతకాకపోతే రాజీనామా చెయ్

## కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి

**కామారెడ్డి, ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా 09 డిసెంబర్ (ప్రభాత వార్త)ఈరోజు ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో ఉన్న శిథిలావస్థకు చేరిన బస్టాండ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి సుభాష్ రెడ్డి గారు పరిశీలించడం జరిగింది. అనంతరం ప్రయాణికులతో మాట్లాడుతూ వారు పడుతున్న ఇబ్బందులను అవస్థలను వారితో మాట్లాడి తెలుసుకోవడం జరిగింది అనంతరం బస్టాండ్ ఆవరణంలో తిరుగుతూ పరిశీలించడం జరిగింది మూత్రశాలలు, పెచ్చులూడిపోతున్న బస్టాండ్ పై కప్పును పరిశీలించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ పార్టీలో గెలిచి కోట్ల రూపాయలకు టిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయిన ఎమ్మెల్యే సురేందర్ కి ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో ఉండే బస్టాండ్ పరిస్థితి కనిపించడం లేదా అని ప్రశ్నించడం జరిగింది. అదేవిధంగా సాక్షాత్తు ఆర్టీసీ చైర్మన్ ని తీసుకువచ్చి బస్టాండ్ పరిశీలించి నెలలు గడుస్తున్న ఇప్పటివరకు శిథిలావస్థలో ఉన్న బస్టాండ్ ను కూల్చి కొత్త నిర్మాణాలు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉంది అన్నారు



అదేవిధంగా బస్టాండ్లో కనీస సౌకర్యాలు లేక మూత్రాశాలలు లేక మహిళా కండక్టర్లు మహిళా ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు ఈ ఎమ్మెల్యే సురేందర్‌కు కనబడటం లేదా అని ప్రశ్నించారు.. అంతే కాకుండా రానున్న రోజుల్లో ఈ ఎమ్మెల్యేకు నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని అని అన్నారు అదేవిధంగా ఈ నెల రోజుల్లో నూతన బస్టాండ్ పనులను ప్రారంభించాలని లేనిచో నియోజకవర్గ ప్రజలందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ముఖ్య నాయకులు ఎంపిటిసిలు సర్పంచులు అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

# పద్మశాలి సంఘ కళ్యాణ మండప స్థల పరిశీలన



**బాన్సువాడ డిసెంబర్ 9 ప్రభాతవార్త**

బాన్సువాడలో పద్మశాలి సంఘం నూతన కళ్యాణ మండప స్థలాన్ని శుక్రవారం పరిశీలించారు. సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఈనెల 11న నిర్వహించే పద్మశాలి సంఘ కళ్యాణ మండప నిర్మాణ భూమి పూజకు పెద్ద ఎత్తున తరలిరావాలని పురపాలక సంఘం చైర్మన్, పద్మశాలి సంఘం కమిటీ అధ్యక్షులు జంగమ్ గంగాధర్ అన్నారు. బాన్సువాడ పట్టణంలోని బస్ డిపో ఎదురుగా ఉన్న స్థలాన్ని సంఘం సభ్యులతో కలిసి చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళ్యాణ మండప నిర్మాణానికి సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి కృషితో 50 లక్షలు రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. తెలంగాణ శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి పద్మశాలి సంఘ సభ్యులకు నూతన కళ్యాణమండపం 50 లక్షలు నిధులు మంజూరు చేయడంతో సంఘ సభ్యులు సభాపతికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు జిల్లా కాశీనాథ్ మండల అధ్యక్షులు జీవన్ జిల్లా కార్యదర్శి గుంట్యాల బాలకృష్ణ, చందుపట్ల నారాయణ, సభ్యులు తుకారం, చందు, అంజయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థికి సన్మానం



**ప్రభాతవార్త,ఇందల్వాయి:**

మండలంలోని తిర్మన్ పల్లీ గ్రామానికి చెందిన హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలలో జిల్లా నిజామాబాదు కు ప్రాతినిధ్యం వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిర్మన్ పల్లి మండలం ఇందల్ వాయి విద్యార్థి అన్నారం వేణు కుమార్ 10 వ.తరగతి జానపద పాటల విభాగంలో ద్వితీయ బహుమతి పొందడం జరిగిన సందర్భంగా శుక్రవారం తిర్మన్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మాంచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గైడ్ టీచర్ శ్రీనివాస్ రావు,మండల ప్రాదేశిక సభ్యులు చింతల దాసు,గ్రామ అభివృద్ధి కమిటి చైర్మెన్ ధర్పల్లి ప్రభాకర్,పాఠశాల యాజమాన్య కమిటి చైర్మెన్ ఇమ్మడి సాయిలు,పాఠశాల ఉపాధ్యాయులు వేణు కుమార్ ను శాలువా కప్పి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా చింతల దాసుగారు మాట్లాడుతూ విద్యార్థికి మంచి భవిష్యత్తు ఉందని గ్రామానికి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చాడని విద్యార్థిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన ఉపాధ్యాయులను ప్రసంశలతో ముంచెత్తి అభినందనందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ వేణుకుమార్ నిత్యము కఠినమైన సాధన చేస్తూ కష్టపడుతూ ముందుకు సాగి రెండవ స్థానము పొందడం చాలా ఆనందంగా ఉన్నదన్నారు.

# ఉరేసుకుని యువకుడు మృతి

**నందిపేట ప్రభాతవార్త:**

నందిపేట్ మండల కేంద్రంలోని బర్కత్ పుర కాలనీ కి చెందిన కొక్కుల దిరజ్ %ూ/శీ% రవి వయస్సు: 24, శుక్రవారం రోజున తన ఇంటిలో ఫ్యాన్ కి చీరతో ఉరి పెట్టుకొని చనిపోవడం జరిగింది మృతుడి తండ్రి ధరకాస్తు మేరకు ..మృతుడు గత కొంత కాలం నుండి మానసిక పరిస్తితి బాగాలేక , ఒకసారి ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయి తిరిగి వచ్చాడని, ఏటువంటి పని లేక ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెంది ఉరి వేసుకుని చనిపోయాడని మృతుడు తండ్రి కోక్కుల రవి ధరకాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్ట్ మార్టం నిర్వహించినట్టు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన డిసిబి చైర్మన్

**నస్రుల్లాబాద్ (ప్రభాతవార్త)**

నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుండావర్ బాలకృష్ణ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు తో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు శుక్రవారం ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి వెళ్లి కుటుంబానికి సభ్యులతో భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బాలకృష్ణ కుటుంబానికి ఒక డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ విట్టల్ జడ్పిటిసి జిల్లా కో ఆప్షన్ మజీద్ మాజీ ఎంపీటీసీ కంది మల్లేష్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్ ప్రతాప్ సింగ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ సమావేశం

**నస్రుల్లాబాద్ ప్రభాతవార్త**

మండల కేంద్రంలో శుక్రవారం రోజు రైతువేదిక వద్ద ఎంపీపీ విట్టల్ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వివిధ శాఖ అధికారులు తమ నివేదికను చదివి వినిపించారు ఆయా శాఖ అధికారులు సమయానికి అందుబాటులో ఉండాలని వివిధ గ్రామ సర్పంచులు సభ దృష్టికి తీసుకువచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎంపీడీవో సర్పంచులు ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన్‌ను శక్కర్ నగర్‌లోనే నిర్మించాలి

**బోధన్,డిసెంబర్09 ప్రభాతవార్త :**

అంబేద్కర్ భవన్‌ను బోధన్ పట్టణం శక్కర్ నగర్ లోనే నిర్మించాలని దళిత ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆనంపల్లి ఎల్లయ్య, పాండు, నవీన్ లు మాట్లాడుతూ అంబేద్కర్ భవన్ నిర్మాణం కొరకు గతంలో తీర్మానించిన స్థలంలోనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ భవన్ కు కేటాయించిన స్థలాన్ని ఇతర మార్కెట్ కి ఇవ్వడమేంటి అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే షకీల్ దళితుల పట్ల మొండి వైఖరి ప్రదర్శిస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు. గతంలో తీర్మానించిన స్థలంలో అంబేద్కర్ భవన్ నిర్మించే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. రేపటి నుండి ప్రతి మండలంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని, దళిత సంఘాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామ్ చందర్, ఎడపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి శంకర్ , సాయిలు, ఖాజాపూర్, కాశీరాం, సాయిలు, మల్లు, కిరణ్, మహిళలు, నాయకులు యువకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రాజీవ్ ప్రమాద బీమా అందజేత

**భిక్కనూరు, ప్రభాతవార్త:**

మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సభ్యత్వం కలిగిన మాడుగుల స్వామి ప్రమాదవశాత్తు చనిపోతే అతని భార్య మాడుగుల పద్మకి రెండు లక్షల రూపాయల రాజీవ్ ప్రమాద బీమా చెక్కును మహాత్మా గాంధి ఐడియాలజీ సెంటర్ వద్ద శుక్రవారం మాజీ మంత్రి షబ్బీర్ అలీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని ఆదుకున్నటువంటి మాజీ మంత్రి షబ్బీర్ అలీ,కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా రుణపడి ఉంటామని పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మద్ది చంద్రకాంత్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి, జంగం పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్,జంగంపల్లి నాయకులు ప్రకాష్ గౌడ్ సత్యం,సిద్దయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎస్.ఐ, కానిస్టేబుల్ దేహదారుడ్య ఉచిత శిక్షణ

**నిజామాబాద్, ప్రభాతవార్త**

బీసీ స్టడీ సర్కిల్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో ఎస్.ఐ % డ% పోలిస్ కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలో క్వాలిఫై అయిన అభ్యర్థులలో 100 మంది అభ్యర్థులకు నెలరోజుల పాటు ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన అనుభవజ్ఞులైన పి.ఈ.టి ల పర్యవేక్షణలో ఇచ్చిన ఎస్.ఐ పోలిస్ కానిస్టేబుల్ దేహదారుడ్య ఉచిత శిక్షణ విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో బీసీ స్టడీ సర్కిల్ నిజామాబాద్ డైరెక్టర్ సి.హెచ్ వెంకన్న మాట్లాడుతు కష్టపడితే ఏదైన సాదించవచ్చు అని, అలాగే ఈ నెల 8నుండి జరిగే పోలిస్ డిపార్టుమెంటు నిర్వహించె దేహదారుడ్య పరీక్ష లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు మెయిన్స్ పరీక్ష కోసం కూడ కష్టపడి చదవాలని మరియు దేహదారుడ్య పరీక్ష లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు బీసీ స్టడీ సర్కిల్ నిజామాబాద్‌లో మెయిన్స్ కోచింగ్‌కై దరఖాస్తు చేసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.ఈ.టిలు స్వామి, అనురాధ, కల్పన,బుచ్చన్న, ప్రసాద్, పీర్యా , స్టడీ సర్కిల్ కో ఆర్డినేటర్ శేఖర్, సిబ్బంది గంగాధర్ మరియు శిక్షణ తీసుకున్న అభ్యర్థులు పాల్గొనడం జరిగింది.

# భార్యను హతమార్చిన భర్త

**బిచ్కుంద ప్రభాతవార్త డిసెంబర్ 09**

వాజిద్‌నగర్ గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మద్యానికి బానిసైన బాలయ్య, తన భార్య కుమ్మరి అంజవ్వను డబ్బులు కావాలంటూ వేధించాడు. ప్రతిరోజు వేధింపులు తాళలేక అంజవ్వ ఏమీ చేయలేని నిస్సహాయురాలు గా చూస్తూ ఉండి గొడ్డలితో భార్య పైన దాడి చేశాడు. దాంతో అంజవ్వ అక్కడికక్కడే మృతి చెందని పేర్కొన్నారు.దాడి చేసిన అనంతరం మద్యం మత్తులో ఇంటి బయటే కూర్చున్నాడు, కాగా గ్రామంలో మైసమ్మ పండుగ నాడు విషాదచేయాలు అలుము కున్నాయి.ఏయస్ఐ ఆధ్వర్యం లో కిరాతక భర్తను అదుపులోకి తీసుకుని, పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత



**ముప్కాల్, ప్రభాతవార్త:**

ముప్కాల్ మండలం కొత్తపల్లి గ్రామనికి చెందిన జైడి నర్సారెడ్డి వాళ్ళ నాయనమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. అలాగే శేంబరి రాజారెడ్డికి ఇటీవల ఆపరేషన్ జరిగిందని తెలిసి అతని ఇంటి వద్ద ఆయనను పరామర్శించారు. ఆయన వెంట సునీల్ సేన సభ్యులు ఉన్నారు.

# దోమ తెరల పంపిణీ



**బోధన్,డిసెంబర్ 09 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కెప్టెన్ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బోధన్ పట్టణం రాకాసిపేట్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దోమ తెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ ఖాజా ఫయాజోద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియాగాంధీ అని అన్నారు. దేశ ప్రధాని పదవిని కూడా వద్దనుకున్న నేత అని, పదేళ్ల పాటు అధికారంలో ఉన్న యూపీఏ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు తోడ్పాటునందించారని తెలిపారు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా సేవలందించిన నాయకురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లొల్లి పర్వయ్య, ఖాజా ఖలీల్, రాజేశ్వర్ పటేల్, మోసిన్, యాసిన్, అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సంతోషిమాత ఆలయంలో జాతర వేడుకలు

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

శుక్రవారం ఆర్మూర్ ,రామన్నపేట సంతోషిమాత ఆలయంలో జాతర వేడుకలు ప్రత్యేక పూజలు ఏర్పాటు చేయడం జరిగింది . అదేవిధంగా పెద్ద ఎత్తున భక్తులు, అన్నదాన కార్యక్రమము సంతోషిమాత ఆలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో దేవిని దర్శించుకోవడం జరిగింది. చైర్పర్సన్ పండిత్ వినీత పవర్ మాట్లాడుతూ దేవి ఉత్సవాలలో పాల్గొనడం మా కుటుంబానికి ఆనందకరంగా ఉందని ప్రతి ఏటా ఉత్సవాలకు తప్పనిసరిగా మా కుటుంబంతో వచ్చి దర్శించుకుంటామని తెలియజేశారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్

**నస్రుల్లాబాద్, ప్రభాతవార్త**

మండలం కేంద్రంలో నెమలి గ్రామంలో అంకుల్ మోహన్ నూతనంగా నిర్మించినటువంటి గృహప్రవేశానికి నిజామాబాద్ జిల్లా ఉమ్మడి డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. అంకుల్ మోహన్ నూతన గృహప్రవేశంకు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

**నసుల్లాబాద్ (ప్రభాతవార్త)**

మండలంలోని నెమలి సాయిబాబా మందిరం మరియు బొమ్మందేపల్లి ఎక్స్ రోడ్ వద్ద ఎస్సై రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ అవగాహన కల్పించారు బ్యాంకుల వద్ద కానీ ఏ టీంలో వద్ద మరియు వ్యాపార సముదాయాల వద్ద సైబర్ నేరగాళ్లు ఉంటారని వారి పట్ల జాగ్రత్త వహించాలని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అభి బిగ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపోలో గ్రేట్ హెల్త్ ఛాలెంజ్

**బోధన్, డిసెంబర్09 ప్రభాతవార్త :**

బోధన్ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ వి.సి.సజ్జనార్ ఆదేశాల మేరకు గ్రేట్ హెల్త్ ఛాలెంజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ఆధ్వర్యంలో పట్టణంలోని సంస్కార్ ఆసుపత్రి వైద్యుడు సుధాకర్ నేతృత్వంలో శుక్రవారం ఆర్టీసీ ఉద్యోగులకు ఉచిత హెల్త్ చెక్ అప్ క్యాంపు ఏర్పాటు చేశారు. సుమారు 200 మంది ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, నివారణకై తగు సూచనలు, సలహాలు, ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లక్ష్మీ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెడు అలవాట్లకు లోను కాకుండా, పౌష్టిక ఆహారం తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. జాగ్రత్తగా వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ స్వామి, సూర్యనారాయణ, చక్రవర్తి, శ్రీనివాస్ రాజు, శ్రీనివాస్, ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

**బోధన్,డిసెంబర్09 ప్రభాతవార్త :**

బోధన్ నియోజకవర్గం రెంజల్ మండలంలోని నీలా గ్రామం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం రెంజల్ పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెంజల్ ఎస్ఐ సాయన్న పాల్గొని మాట్లాడుతూ ఈ రోజుల్లో ప్రజలు ఆన్ లైన్ మోసాలకు గురవుతున్నారని, మొబైల్ ఫోన్ ల ద్వారా మెసేజ్ లు పంపి, ఫోన్ చేసి బ్యాంక్ నుండి మాట్లాడుతున్నామని, మీ ఖాతా నెంబర్, ఏటీఎం వివరాలను చెప్పాలని, మోసపూరిత కాల్ చేసి ఓటిపి నంబర్ చెప్పాలని, వినయంగా అడుగుతారని వివరించారు. ఇలా ఆడిగితే ఎవరు కూడా ఇవ్వద్దని లేదంటే, మీ ఖాతాలో డబ్బులు ఖాళీ అవుతాయని తెలిపారు. అదే విదంగా ఎవరైనా పాఠశాలలో విద్యార్థినులకు ర్యాగింగ్ చేస్తే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులు సోదర భావంతో మెలిగి ఉండాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం వికటించి పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు.